కెరటం
( సామాన్యుడి ఆయుధం )
న్యూస్
సోమవారం 20 జనవరి 2025 తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన మీడియా సంస్థ



# ఎర్రుపాలెం మండల అభివృద్ధికి పటిష్ట చర్యలు...

- ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క
- ఎర్రుపాలెం మండల కేంద్రంలో మరో 50 పడకల ఆసుపత్రి
- పర్యాటకంగా ఎర్రుపాలెం అభివృద్ధి ద్వారా స్థానిక యువతకు ఉపాధి కల్పన
- గ్రామసభల ద్వారా మాత్రమే అర్హుల జాబితా ఎంపిక అవుతుంది

ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్

ఎర్రుపాలెం మండల అభివృద్ధికి పటిష్ట చర్యలు తీసుకుంటున్నామని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు అన్నారు. ఆదివారం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఎర్రుపాలెం మండలంలో పర్యటించి పలు సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపనలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంల ప్రారంభోత్సవాలు చేసారు. ఎర్రుపాలెం మండలం నరసింహాపురంలో 7 లక్షలతో అంతర్గత సిమెంట్ రోడ్ల నిర్మాణానికి, బుచ్చిరెడ్డిపాలెం లో 12 లక్షలతో, బనిగండ్లపాడులో 19.25 లక్షలతో చేపట్టిన అంతర్గత సిమెంట్ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపనలు చేసి, బనిగండ్లపాడులో కోటి 56 లక్షలతో ప్రాథమిక ఆరోగ్య కేంద్ర భవనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ, బనిగండ్లపాడు ఆసుపత్రి భవనం నిర్మించుకున్నామని, నేడు ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. మండలంలో మిగతా 2లో..



# ఇందిరమ్మ పాలనలో పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు

- ఇందిరమ్మ ఇండ్ల కోసం హౌసింగ్ శాఖను పునరుద్ధరించాం
- మంత్రి పొంగులేటి

4

పెద్ద కర్మ



మా తండ్రి గారైన
కీ॥శే॥ శ్రీ మారెడ్డి వెంకట నర్సయ్య గారు
తేది: 10-01-2025 శుక్రవారం (ముక్కోటి ఏకాదశి) నాడు స్వర్గస్తులైనారని తెలుపుటకు చింతిస్తున్నాము.
తేది: 20-01-2025 సోమవారం రోజున వారి పెద్దకర్మ జరుపబడును కావున తామెల్లరూ విచ్చేసి వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూర్చగలరని మా యొక్క మనవి.
కార్యస్థలం
హరిత గార్డెన్స్, ఖమ్మం - ఇల్లందు రోడ్, ఖమ్మం
సమయం : ఉదయం 11.45 ని॥లకు
ఇట్లు
భార్య: కీ॥శే॥ రాధమ్మ గారు
కుమారులు - కోడల్లు : సీతారామయ్య - మాధురి, నాగేశ్వరరావు - ఉమ మహేశ్వరి, వీరయ్య - సుధారాణి, మనవలు, మనవరాళ్ళు మరియు కుటుంబ సభ్యులు
ఇంటి నెం.15-13-82, opp.టిడిపి ఆఫీసు,బ్యాంక్ కాలని, ఖమ్మం.

# మహిళ ఎదుగుదల ఓర్వలేరా..?

- **తాత మధుకు దొబ్బల సౌజన్య ప్రశ్న**

**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

మహిళల ఎదుగుదలను తాత మధుసూదన్ ఓర్చుకోలేకపోతున్నారని జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య విమర్శించారు.





ఆదివారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవనంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు. మల్లు నందిని విక్రమార్కపై తాత మధుసూదన్ విమర్శలు చేయడం మహిళల ఎదుగుదల పట్ల ఆయనకున్న వక్రబుద్ధి బయటపడిందని స్పష్టం చేశారు. అమ్మ ఫౌండేషన్ ద్వారా నిత్యం ప్రజల్లో ఉంటూ ఎన్నో సేవా కార్యక్రమాల్లో పాల్గొంటున్నారని అలా అంటే ఆమెపై విమర్శలు చేయడం సిగ్గు చేటని ఎద్దేవా చేశారు. కళ్యాణ లక్ష్మి చెక్కులు, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు సామాన్య కార్యకర్తలకు కూడా పంచుతున్నారని మల్లు నందిని విక్రమార్క పంపిణీ చేయడంలో తప్పేముందని ప్రశ్నించారు.ప్రజా సమస్యలపై నోరు విప్పని తాత మహిళను నిందించడానికి నోరు విప్పడం సిగ్గు చేటన్నారు. డిప్యూటీ ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఖ్యాతిని దెబ్బ తీయాలనే దురుద్దేశంతో బిఆర్ఎస్ నాయకులు తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. మీ ప్రభుత్వ హయాంలో కేటీఆర్ కుమారుడు హిమాన్షుకి ఏసిపి ర్యాంక్ స్థాయి అధికారిని నియమించి భద్రత కల్పించింది. అప్పుడు మీకు కళ్ళు కనపడలేదా ఘాటుగా విమర్శించింది.. పది ఏండ్లు అధికారంలో ఉండి రాష్ట్ర అభివృద్ధిని కుంటు పడేసి నేడు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో రాష్ట్రం అభివృద్ధి బాటలో పరుగులుపెడుతుంటే అది చూసి ఓర్వలేక లేని పోని ఆరోపణలు చేయడమే పనిగా పెట్టుకొని విమర్శిస్తున్నారని దుయ్యాబట్టారు.భట్టి విక్రమార్క నాలుగు సార్లు ఏకధాటిగా ఎమ్మెల్యేగా గెలుపొందారని స్థానిక ప్రజలకు భట్టి విక్రమార్క అంటే ఏంటో అక్కడ ఉన్న స్థానిక బి ఆర్ ఎస్ నేతలు అంటే ఏంటో తెలుసని తాత మధు పనిగట్టుకొని వెళ్లి చెప్పాల్సిన పని లేదని అన్నారు. ప్రజలు మీపై విరక్తి చెందే ఇంట్లో కూర్చోబెట్టారని ఇకనైనా మాట్లాడే ముందు మనం ఎక్కడ ఉన్నాం అని ఆత్మ పరిశీలన చేసుకొని మాట్లాడాలని హితవు పలికారు. నందిని విక్రమార్క ఏ కార్యక్రమం చేసిన తన స్వచ్ఛంధ సేవ సంస్థ ద్వారా మాత్రమే చేస్తారనేది గుర్తు పెట్టుకోవాలని అన్నారు.ఖమ్మం జిల్లా మహిళా సెక్రటరీ ఏలూరి రజిని, బలుసు లక్ష్మి ,బిక్కిసాని స్వరూప, గుంటి భవానీ,చంద్రకళ, గొడుగు రమాదేవి, భార్గవి అనూష, చంద్రిక తదితరులు పాల్గొన్నారు.

# ఆలోచింపజేసిన సంకల్పం నాటిక

- **మహిళా పాత్రధారులతో అద్భుత ప్రదర్శన**

**ఖమ్మం కల్చరల్, కెరటం న్యూస్**





భక్త రామదాస్ కళాక్షేత్రంలో నెల నెలా వెన్నెల 90వ కార్యక్రమంలో భాగంగా ప్రదర్శించిన సంచాలనాత్మక నాటిక సంకల్పం ప్రేక్షకులను ఆలోచింపజేసింది. విశాఖపట్నం జాస్మిన్ ఆర్ట్స్ అండ్ కల్చరల్ ఈవెంట్స్ వారి ఆధ్వర్యంలో సంకల్పం నాటికను అద్భుతంగా ప్రదర్శించారు. మహిళా పాత్రధారులతో ఆధ్యాంతం ఈ నాటిక కొనసాగి ప్రేక్షకులను ఆకట్టుకుంది ఉత్తమ రైతుగా ఎదిగి రైతే దేశానికి రాజని నిరూపించింది. వనం శ్రీముఖి శాస్త్రీయ నృత్య ప్రదర్శన ప్రేక్షకులను రంజింపజేసింది. తొలుత కీర్తిశేషులు సరళాదేవి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జరిగిన సభకు ముఖ్యఅతిథిగా హార్వెస్ట్ విద్యాసంస్థల కరస్పాండెంట్ రవి మారుత్ మాట్లాడుతూ కళలను ప్రోత్సహించాలని అన్నారు. ఎంతో శ్రమ కోర్చి కళారూపాలను తయారు చేస్తున్న కళాకారులను అభినందించారు. ప్రముఖ న్యాయవాది జిల్లా లక్ష్మీనారాయణ . తిరుమల చార్యులు వనం కృష్ణవేణి నిర్వాహకులు అన్నాబత్తుల సుబ్రమణ్య కుమార్ మూట మర్రి డాక్టర్ నాగబతిన్ రవి దేవేందర్ సదానందం లక్ష్మీనారాయణ. యాంకర్ మొగిలి గుణకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎర్రుపాలెం మండల అభివృద్ధికి పటిష్ట చర్యలు...



(మొదటిపేజీ తరువాయి..)

బనిగండ్లపాడును ముఖ్య కూడలిగా మారుస్తున్నామని, కట్టలేరుపై బ్రిడ్జి, మధిర నుంచి డైరెక్ట్ లింక్ రోడ్డు ఏర్పాటు, మైలవరం రహదారి, ఎర్రుపాలెం రోడ్డు విస్తరణ వంటి కార్యక్రమాల ద్వారా బనిగండ్లపాడు అభివృద్ధి చెందుతుందని అన్నారు. బనిగండ్లపాడు ఆసుపత్రిలో ఇంకనూ ఏమేం కావాలో ప్రణాళిక తయారు చేసే సమర్పించాలని వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డిప్యూటీ సీఎం ఆదేశించారు. ఆసుపత్రి పక్కన ఉన్న జూనియర్ కళాశాల భవనం శిథిలావస్థకు చేరుకుందని, నిధులు మంజూరు చేసి పూర్వ వైభవం తీసుకు వస్తామని, ప్రతిపాదనలు సమర్పించాలని అన్నారు. ఎర్రుపాలెం మండల కేంద్రంలో మరో 50 పడకల ఆసుపత్రి ఏర్పాటుకు కలుగుతాయని అన్నారు. జనవరి 26 నుంచి వ్యవసాయ యోగ్యమైన భూములకు ఎటువంటి షరతులు లేకుండా ఎకరాకు 12 వేలు చొప్పున రైతు భరోసా సహాయం అందిస్తామని, గ్రామసభలు నిర్వహించి ప్రజల సమక్షంలోనే అర్హుల ఎంపిక జరుగుతుందని, ఎవరైనా అర్హుల పేర్లు రాకపోతే గ్రామ సభలో చెబితే అక్కడే లబ్ధిదారుల జాబితాలో పేర్లు నమోదు చేయడం జరుగుతుందని అన్నారు. అర్హత కలిగిన ప్రతి కుటుంబానికి రేషన్ కార్డు అందుతుందని, గ్రామాలలో మాత్రమే అర్హుల జాబితా తయారవుతుందని, ప్రజలకు ఎటువంటి అపోహలు ఉండాల్సిన అవసరం లేదని అన్నారు. ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకానికి నిష్పక్షపాతంగా అర్హులను ఎంపిక చేసి పథకం అమలు చేస్తామని అన్నారు. ప్రజాపాలనలో ప్రజా ప్రభుత్వం ప్రజల సమక్షంలోనే నిర్ణయాలు



చర్యలు తీసుకుంటామని అన్నారు. 2 ఆసుపత్రులు మండల ప్రజలకు సేవలు అందిస్తాయని డిప్యూటీ సీఎం అన్నారు. విద్యా పరంగా మండల అభివృద్ధికి అవసరమైన కార్యాచరణ పకడ్బందీగా అమలు చేస్తామని అన్నారు. ఎర్రుపాలెం మండలంలో ఉన్న ఆహ్లాదకరమైన పరిస్థితులు వాతావరణాన్ని ఆస్తి లాగా వాడుకొని పర్యాటకంగా ఈ ప్రాంత అభివృద్ధికి ప్రణాళికలు తయారు చేశామని, జమలాపురం వెంకటేశ్వర స్వామి దేవాలయం వద్ద ఏకో పార్క్, ఇనిద్రమ్మ చెరువు, పేట చెరువు వద్ద పర్యాటక ప్రాజెక్టులుగా రాబోతున్నాయని అన్నారు. పర్యాటకంగా ఎర్రుపాలెం మండలం అభివృద్ధి చేయడం ద్వారా ప్రపంచ వ్యాప్తంగా వివిధ పర్యాటకులు ఇక్కడికి వచ్చి సమయం గడుపుతారని, స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు వుంటాయని డిప్యూటీ సీఎం తెలిపారు. అనంతరం 48 లక్షలతో నిర్మించిన ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం లిమిటెడ్, పెదగోపవరం గోదామును ఉప ముఖ్యమంత్రి ప్రారంభించారు. తక్కెళ్ళపాడు గ్రామంలో 13.50 లక్షలతో, సఖినవీడు గ్రామంలో 9.20 లక్షలతో చేపట్టిన అంతర్గత సిమెంట్ రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, డిసిసిబి చైర్మన్ దొండపాటి వెంకటేశ్వర రావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. బి. కళావతి బాయి, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, డిపిఓ ఆశాలత, పీఆర్ ఇఇ వెంకటరెడ్డి, ఎర్రుపాలెం తహసీల్దార్ ఉషా శారద, ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల వాగ్దానాలను అమలు చేయాలి





**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్ ప్రతినిధి**

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేసిన వాగ్దానాలను వెంటనే అమలు చేయాలి అని సిఐటియు రాష్ట్ర నాయకులు యర్రా శ్రీకాంత్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పోన్నం వెంకటేశ్వరరావు, రైతు సంఘం జిల్లా కార్యదర్శి మాదినేని రమేష్‌లు పిలుపునిచ్చారు. ఈరోజు ప్రజా సంఘాలు కార్మిక సంఘం, వ్యవసాయ కార్మిక సంఘం, రైతు సంఘం ల ఆధ్వర్యంలో స్థానిక వర్తక సంఘం భవనంలో సదస్సు జరిగింది. ఈ సదస్సుకి వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు యర్రా శ్రీనివాసరావు, సిఐటియు జిల్లా కార్యదర్శి తుమ్మ విష్ణువర్ధన్, సిఐటియు జిల్లా అధ్యక్షులు కళ్యాణ వెంకటేశ్వరరావు అధ్యక్షతన సదస్సు జరిగింది. ఈ సదస్సులో సిఐటియు రాష్ట్ర నాయకులు యర్రా శ్రీకాంత్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పొన్నం వెంకటేశ్వరరావు, రైతు సంఘం జిల్లా కార్యదర్శి మాదినేని రమేష్ లు మాట్లాడుతూ ఈ పది సంవత్సరాల కాలంలో కేంద్రంలో మోడీ ప్రభుత్వం ఈ రాష్ట్రంలో గతంలో పాలించిన కేసీఆర్ ప్రభుత్వం గానీ ఇ ప్పుడు పాలిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం గానీ ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయకుండా మీన వేషాలు లెక్క వేస్తా ఉంది. కేంద్రంలో అధికారంలోకి వచ్చే ముందు మోడీ ప్రభుత్వం కార్మికులకు రైతులకు ఎన్నో పథకాలు అమలు చేస్తామని రైతులకు గిట్టుబాటు ధర కల్పిస్తామని అలాగే నిరుద్యోగ యువతకు ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని పేదవారి ఎకౌంట్లలో 15 లక్షల రూపాయలు చొప్పున ఖాతాలో వేస్తామని ఇల్లు లేని పేదవాడికి ఇల్లు కట్టిస్తామని ఎన్నో వాగ్దానాలు చేశాడు మోడీ ప్రభుత్వం కానీ ఇప్పుడు ఆ వాగ్దాలన్నింటినీ తుంగలో తొక్కేసి బూర్జువా బడా పెట్టుబడిదారులకు కొమ్ము కాస్తూ ఆదానీలకు అంబానీలకు వేలకోట్ల రూపాయలు మాఫీ చేస్తున్నాడు ఒక పేద రైతు తన పొలంలో పంట వేసుకోవడానికి ఒక లక్ష రూపాయల లోన్ తెచ్చుకుంటే ఆ రైతు పంట పండక గిట్టుబాటు ధర లేక బ్యాంకు రుణం చెల్లించకపోతే బ్యాంకు అధికారులు వెంటనే రైతు ఇంటిని వేలం వేస్తామని బెదిరించడం పొలం వేలవేస్తామని బెదిరించడం జరుగుతా ఉంది కానీ వేల కోట్లు అప్పులు తీసుకొని ఎగనామం పెట్టి ఇతర దేశాలు పారిపోయిన విజయ మాల్యాను గాని నీరవ్ మోడీని గాని అరెస్టు చేయకుండా వాళ్ల రుణాలను కట్టించకుండా వాళ్ళ ఇతర దేశాలకు పారిపోయేటట్లు చేసి అక్కడ జలసాలు చేసేటట్లు చేస్తా ఉంది అంగన్వాడీలకు గాని ఆశా వర్కర్లు గాని ఇంకా ఇతర రంగాల పనిచేస్తున్న కార్మికులకు కనీస వేతనం 28,000 ఇవ్వాలి కానీ ఆ చట్టాన్ని కూడా అమలు చేయకుండా ఇంకా కార్మిక చట్టాలకు తూట్లు పొడిచే విధంగా చట్టాలు చేస్తా ఉంది కార్మికులు యూనియన్ సంఘాలు పెట్టనీయకుండా సమ్మెలు చేయకుండా వాళ్ళ హక్కుల సాధన కోసం పోరాటాలు చేయకుండా రైతుల మీద కార్మికుల మీద దమనకాండ ప్రయోగిస్తా ఉంది. రైతులు గత సంవత్సరం సుమారు సంవత్సరం పాటు తమ హక్కుల సాధనకై తమ వ్యవసాయ రంగాన్ని కాపాడుకోవడం కోసమై పంటకు గిట్టుబాటు ధర కోసం రైతులు పోరాటానికి దిగితే నల్ల చట్టాలను రద్దు చేయాలని కోరితే ప్రభుత్వం వెనక్కి తగ్గి మీ హక్కుల్ని తీరుస్తాము అని మాట ఇచ్చిన మోడీ ప్రభుత్వం ఇంత మటుకు వాటిని అమలు చేయకుండా మళ్లీ నల్ల చట్టాలను అమలు చేయాలని చూస్తుంది ఈ మోడీ ప్రభుత్వం .అందుకనే మళ్ళీ రైతులు రోడ్ల మీదకు వచ్చి పోరాటాలు చేస్తా ఉంటే తమ గిట్టుబాటు ధరలు కావాలని నల్ల చట్టాలు రద్దు చేయాలని సుమారు 50 రోజుల నుండి రైతు సంఘం నాయకుడు జగజ్జిత్ సింగ్ దల్లేవాల్ ఆమరణ నిరాహార దీక్ష చేస్తుంటే కనీసం నిమ్మకు నీరు తినట్టుగా కూడా ఈ మోడీ ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. పట్టించుకోవడమే కాకుండా రైతులపై లాఠీచార్జి భాష్పాయలు నీటి ఫిరంగులు తోటి



రైతుల పోరాటాన్ని అణిచివేయాలని చూస్తా ఉంది. అలాగే ఇక్కడ ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేయడంలో విఫలమైంది అలాగే వ్యవసాయ కూలీలకు 12000 రూపాయలు ఇస్తామని ఆహామీని అమలు చేయలేదు. అలాగే రైతు భరోసా రైతులకు 15వేల రూపాయలు ఇస్తామని ఎన్నికలలో ప్రకటించి వాటిని అమలు చేయకుండా సమయాన్ని పెంచుకుంటూ పోతావుంది వీటన్నిటిమీద రాబోవు కాలంలో అన్ని ప్రజా సంఘాలను కలుపుకొని రైతులను కలుపుకొని వ్యవసాయ కూలీలను కలుపుకొని కార్మికులను కలుపుకొని హక్కుల కోసం పోరాటాలు చేస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు , రైతు సంఘం జిల్లా నాయకులు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు,వై విక్రం , మెరుగు సత్యనారాయణ, భూక్య శ్రీనివాసరావు,ఎం ఏ జబ్బర్ , షేక్ . విపి మీరా, దొంగల తిరుపతిరావు, పిన్నింటి రమ్య , బండారు యాకయ్య,బోడ పట్ల సుదర్శన్, ఎస్ నవీన్ రెడ్డి, బత్తిని ఉపేందర్, షేక్ నాగులమీ రా , 35 వ డివిజన్ కార్పొరేటర్ ఎల్లంపల్లి వెంకట్రావు, 31 డివిజన్ కార్పొరేటర్ ఎర్ర గోపి, యర్రా మల్లికార్జున్, వజేనేపల్లి శ్రీనివాసరావు, పత్తిపాక నాగ సులోచన, తదితరులు పాల్గొన్నారు.

## వడ్డె శ్రీనివాసరావు కుటుంబానికి ఎమ్మెల్సీ తాతా మధు పరామర్శ



**ఖమ్మం రూరల్, కెరటం న్యూస్**

ఖమ్మం రూరల్ మండలం, బారుగూడెం గ్రామం నందు ఇటీవల అనారోగ్యంతో మరణించిన వడ్డే శ్రీనివాస రావు పెద్దఖర్మ కార్యక్రమానికి హాజరై, నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన ఖమ్మం జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ %౦% బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదనరావు ఈ కార్యక్రమంలో ఖమ్మం రూరల్ మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బెల్లం వేణుగోపాల్, నాయకులు బండి సతీష్, తాతా రవిందర్ మరియు రూరల్ మండల నాయకులు పాల్గొన్నారు.

## అన్నప్రాశన వేడుకకు హాజరైన బీఆర్ఎస్ నేతలు



**ముదిగొండ, కెరటం న్యూస్ ప్రతినిధి**

ముదిగొండ మండలం పమ్మి గ్రామంలో బిఆర్ఎస్ నాయకులు ఉపేందర్ దంపతుల కుమారుడి అన్నప్రాసన వేడుకలకు హాజరైన ఎమ్మెల్సీ ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాతామధుసూదన్ మరియు మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య ఈ కార్యక్రమంలో ముదిగొండ మండల పార్టీ అధ్యక్షులు వాచేపల్లి లక్ష్మారెడ్డి, మాజీ ఎంపీపీ సామినేని హరిప్రసాద్, మండల కార్యదర్శి గడ్డం వెంకట్, నాయకులు బంక మల్లయ్య, సీతారామయ్య, బిక్షం, అనంత రాములు, వీరబాబు, సీల్వరాజు, జీడయ్య తదితరులు పాల్గొన్నారు.

## కోలేటి కుటుంబానికి బీఆర్ఎస్ నేతల పరామర్శ



**ముదిగొండ, కెరటం న్యూస్ ప్రతినిధి**

ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన ముదిగొండ మండలం మల్లన్న పాలెం మాజీ గ్రామ సర్పంచి కోలేటి శ్రీనివాసరావు చిత్రపటానికి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులకు సానుభూతి వ్యక్తం చేసిన స్థానిక సంస్థల ఎమ్మెల్సీ %౦% బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు తాతా మధుసూదన్ మరియు సత్తుపల్లి మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య..కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎంపీపీ సామినేని హరిప్రసాద్, పార్టీ మండల అధ్యక్షులు వాచేపల్లి లక్ష్మారెడ్డి, సీనియర్ నాయకులు బంక మల్లయ్య, పార్టీ మండల కార్యదర్శి గడ్డం వెంకట్, పచ్చ సీతారామయ్య, అనంత రాములు, వీరబాబు, సీల్వరాజు, గ్రామ నాయకులు జీడయ్య తదితరులు పాల్గొన్నారు.

# బుద్ధిస్ట్ సొసైటీ ఆఫ్ ఇండియా క్యాలెండర్ ఆవిష్కరణ

**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

భారతీయ బౌద్ధ మహాసభ ఖమ్మం జిల్లా శాఖ ఆధ్వర్యంలో బౌద్ధ క్యాలెండర్ ఆవిష్కరణ.. ఆదివారం నాడు ఖమ్మం పట్టణమునందు అంబేద్కర్ విగ్రహం దగ్గర తెలంగాణ భారతీయ బౌద్ధమసభ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ముద్రించిన క్యాలెండర్ ను ఈరోజు ఖమ్మం జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఆవిష్కరించడం జరిగినది. ఈ కార్యక్రమమునకు ముందుగా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహమునకు పూలమాల సమర్పించి , బుద్ధ వందనం కార్యక్రమం నిర్వహించి, క్యాలెండర్ను ఆవిష్కరించడం జరిగినది ఈ క్యాలెండర్



ఆవిష్కరణకు ముఖ్య వక్తలుగా బి ఎస్ ఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఉపాసకులు %వ్ర% బసవయ్య గారు, బిఎస్ఐ ఖమ్మం జిల్లా అధ్యక్షులు ఉపాసకులు పెద్దపాక వెంకట్ బి ఎస్ ఐ నాయకులు కోట .దామళ్ళ సత్యం.లింగాల రవికుమార్ గద్దల చంద్రయ్య సీతారాములు రాకం శ్యాంబాబు టీచర్ పత్తిపాటి వెంకట్, దామోదర్ టీచర్, బండి రవి, బుర్ర నవీన్, తదితరులు బిఎస్ఐ ఖమ్మం జిల్లా నాయకులు పాల్గొన్నారు.

# రైతులను బలి పశువులు చేయకండి...

**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్ ప్రతినిధి**






ఎన్నికల ముందు రైతులకు ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయకుండా రైతులను బలుపశులు చేస్తే చూస్తూ ఊరుకునేది లేదని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండపర్తి గోవిందరావు జిల్లా అధ్యక్షులు దొండపాటి రమేష్ ప్రభుత్వాలను హెచ్చరించారు ఆదివారం నాడు గుడ్డుగొర్ల శ్రీను అధ్యక్షులు జరిగిన తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం చిన్న గోపతి గ్రామ శాఖ మహాసభలో వారు పాల్గొని ప్రసంగించారు పంటలకు గిట్టుబాటు ధర కల్పించడానికి ప్రభుత్వ పరి పాలకులు రైతులు పట్ల సవితి తల్లి ప్రేమను వలబోస్తున్నారని వారు ఆరోపించారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వా బడ్జెట్లో లో వ్యవసాయ రంగానికి 50% నిధులు కేటాయించాలని వారు ప్రభుత్వాలను డిమాండ్ చేశారు చీడ పీడ అనేక వైరస్లు అకాల వర్షాలు తుఫానులువచ్చి పంటలను నష్టం జరిగి రైతులు తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారు అని వారు ఆవేదన వ్యక్తం చేశారు పంటల భీమా పథకం ఏర్పాటు చేసి తక్షణమే అమలు చేయాలని వారు ప్రభుత్వాలు కోరారు రైతులకు ఆరోగ్య భద్రత వృద్ధాప్య పెన్షన్ కల్పించాలని పంట పొలాలకు రహదారుల సౌకర్యం కల్పించాలని బ్యాంకు నుంచి పంట పెట్టుబడి కోసం ఎకరానికి రెండు లక్షల రూపాయలు చొప్పున పావలా వడ్డీ మీద రుణాలు ఇవ్వాలని ప్రభుత్వాలను వారు కోరారు భూ సమగ్ర సర్వే ద్వారా భూమి సాగులో ఉన్న రైతులకు మరియు సాదా కాగితం మీద ఉన్న భూ రైతులకు సాదా బైనామా ద్వారా రైతులందరికీ పట్టాదారు పాస్ పుస్తకాలు ఇవ్వాలని రుణాల కోసం బ్యాంకులు చుట్టూ భూ సమస్య పరిష్కారం కోసం రెవెన్యూ ఆఫీసుల చుట్టూ ఇతర అవసరాల కోసం ప్రభుత్వ ఆఫీసు చుట్టూ రైతులు తిరిగి ఇబ్బందులు పడకుండా ప్రభుత్వం ప్రణాళిక బద్ధంగా రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేని ప్రభుత్వ పరిష్కారం చేయాలని వారు ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేశారు ప్రభుత్వాలు మారిన నేటికీ రైతాంగ సమస్యలు పరిష్కారం చేయకపోవడం విచారకరమని వారన్నారు మాటలతో కాలాన్ని గడిపేస్తూ ప్రచారాలే ప్రాణపాయంగా పరిపాలన సాగించడం దుర్మార్గమని వారు పేర్కొన్నారు దేశానికి అన్నం పెట్టే రైతన్న మేలు చేయటం లో పరిపాలకులకు మనసు రావకపోవడం దురదృష్టకరమని వారు అన్నారు రైతులు గ్రామ గ్రామాన తెలంగాణ రాష్ట్ర రైతు సంఘాన్ని బలోపేతం చేయాలని వారు పిలుపునిచ్చారు ఈ మహాసభలో రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు తమ్మిశెట్టి వెంకటేశ్వర్లు రైతు సంఘం మండల నాయకులు దేరంగుల లక్ష్మయ్య పొట్లపల్లి వెంకటేశ్వర్లు బండారు కోరువీరు తదితరులు పాల్గొన్నారు మహాసభ ముందుగా తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ప్రతాకాన్ని జిల్లా ఉపాధ్యక్షులు తమ్మిశెట్టి వెంకటేశ్వరరావు ఆవిష్కరించారు మహాసభ లో గ్రామ రైతు సంఘం అధ్యక్షుడిగా గుడ్డు గొర్ల శ్రీను ప్రధాన కార్యదర్శి దేరంగు లక్ష్మయ్య తోపాటు 11 మంది కమిటీ సభ్యులను మహాసభ ఎన్నుకున్నది.

# క్రీడలు ఐక్యతను చాటి చెబుతాయి :పోలీస్ కమిషనర్

**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**



క్రీడలు ఐక్యతను చాటి చెబుతాయని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అన్నారు. పోలీస్ వార్షిక స్పోర్ట్స్ మీట్ -2025 ఖమ్మంలోని పోలీస్ హెడ్ క్వార్టర్స్ పరేడ్ మైదానంలో పోలీస్ కమిషనర్ చేతుల మీదుగా ఆదివారం ఘనంగా ప్రారంభ మయ్యాయి. తొలుత పోలీసు క్రీడాకారుల నుంచి ఆయన గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం శాంతి కపోతాలు ఎగురవేసి క్రీడా పతాకాన్ని ఆవిష్కరించారు. కమిషనరేట్ పరి ధిలోని ఖమ్మం టౌన్ ,ఖమ్మం రూరల్ ,వైరా ,కల్లూరు సబ్ డివిజన్ల సివిల్ పోలీసులు, ట్రాఫిక్, ఆర్మ్ డ్ రిజర్వ్ ఫోర్స్, స్పెషల్ వింగ్స్ స్టాఫ్ మొత్తం 300 మంది క్రీడాకారులు పాల్గొ న్నారు. పురుషులకు, మహిళలకు వేర్వేరుగా పోటీలు నిర్వహిస్తున్నారు. ఈ మూడు రోజుల పాటు జరగనున్నాయి. పురుషులకు 100, 200, 400, 800, 1500 మీటర్ల పరుగు పందెంతో పాటు కబడ్డీ, షాట్పుట్, డిస్కస్త్రో, జావెలిన్, హైజంప్, లాంగ్లింప్, వాలీబాల్, టగ్ ఆఫ్ వార్, 4x400 రిలే, 4x100 రిలే విభాగా ల్లో పోటీలు నిర్వహించారు. తొలిరోజు వాలీబా ల్ పురుషుల విభాగంలో ఖమ్మం టౌన్ వర్సెస్ కల్లూరు టీమ్ ప్రారంభ మ్యాచ్ ను పోలీస్ కమిషనర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ శారీరకవ్యా యమం, క్రీడలు ప్రతి ఒక్కరికీ అవసరమని, పోలీస్ శాఖలో మానసికంగా శారీరక సామర్థ్యా న్ని కలిగి వుంటేనే సమాజ సేవలో రాణిస్తారని అన్నారు. శాంతి భద్రతల పరిరక్షణలో నిత్యం బిజిగా ఉండే పోలీసు సిబ్బందికి ఇలాంటి క్రీడా పోటీలు నూతన ఉత్సాహాన్నిస్తాయన్నారు. క్రీడల్లో గెలుపు,ఓటములు సహజమని ప్రతి ఒక్కరూ క్రీడా స్ఫూర్తితో ముందుకు వెళ్లాలన్నారు. పోలీస్ శాఖ కల్పించిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోని జోనల్, రాష్ట్ర స్థాయి, జాతీయ స్థాయి పోలీస్ క్రీడలలో విజయం సాధించాలని అకాం క్షించారు. కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ ఆడ్మిన్ నరేష్ కుమార్, అడిషనల్ డీసీపీ లా & ఆర్డర్ ప్రసాద్ రావు, ఏఆర్ అడిషనల్ డీసీపీ విజయ బాబు, ట్రైనీ ఐపిఎస్ రుత్విక్ సాయి, ఏసీపీలు సాంబరాజు, నర్సయ్య, సుశీల్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీ వద్దిరాజు సన్నిహితులు విష్ణుమూర్తి అకాల మృతి

**హైదరాబాద్ బ్యూరో, కెరటం న్యూస్**





తన సన్నిహితులు బత్తినీడి ఆది విష్ణుమూర్తి అకాల మృత్యువుకు లోనవ్వడం పట్ల రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర తీవ్ర దిగ్భ్రాంతి చెందారు.ఆయన అకస్మాత్తుగా అస్వస్థతకు గురై హైదరాబాద్ నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ఆదివారం తెల్లవారుజామున తుదిశ్వాస విడిచారు.విష్ణుమూర్తి నాలుగు రోజుల కిందట అనారోగ్యానికి గురైనట్లు కేరళ పర్యటనలో ఉన్న ఎంపీ రవిచంద్రకు తెలిసిన వెంటనే ఫోన్ చేసి ఆయన కుమారుడు దీపక్‌తో మాట్లాడారు. అటుతర్వాత ఆస్పత్రిలో విష్ణుమూర్తిని చూసి, డైరెక్టర్ డాక్టర్ ఏన్.బీరప్ప తదితర వైద్య నిపుణులతో ఎంపీ వద్దిరాజు సమావేశమై మరింత మెరుగైన చికిత్స అందించాల్సిందిగా కోరారు.ఆదివారం తెల్లవారుజామున ఆయన పరమపదించారని తెలుసుకున్న ఎంపీ రవిచంద్ర తీవ్ర దిగ్భ్రాంతికి లోనయ్యారు. పార్థివదేహాన్ని నిమ్స్ ఆస్పత్రి మార్చురీలో ఉంచగా,మాసబ్ ట్యాంక్ విజయనగర్ కాలనీలోని ఆయన నివాసానికి వెళ్లి కుమారుడు దీపక్ ను ఎంపీ వద్దిరాజు తన సమీప బంధువు ఆకుల రాజయ్య,సన్నిహితులు వీ.ప్రకాష్,మరికల్ పోత సుధీర్ కుమార్, చెరుకూరి శేషగిరిరావు,ఊసా రఘు,శ్రీనివాస్ రెడ్డిలతో కలిసి వెళ్లి ఓదార్చారు, కుటుంబ సభ్యులను పరామర్శించి, సంతాపం ప్రకటిం చారు, మనోధైర్యాన్నిచ్చారు.విష్ణు పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతున్ని వారు ప్రార్థించారు. అలాగే, ఎంపీ రవిచంద్ర తమ్ముడు వద్దిరాజు వెంకటేశ్వర్లు, కుమారులు వద్దిరాజు శ్రీనివాస్,వద్దిరాజు నాగరాజు,వద్దిరాజు నిఖిల్ చంద్రలు విష్ణుమూర్తి కుమారుడు దీపక్ ను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## కోలాహలంగా టీఎన్జీఓస్ అత్మీయ విందు

- జిల్లా అధ్యక్షుడు గుంటుపల్లి నివాసంలో ఏర్పాటు







**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్ ప్రతినిధి**

ఇటీవల ఖమ్మం జిల్లా టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షులుగా ఎన్నికైన గుంటుపల్లి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఆదివారం ఉద్యోగులకు యూనియన్ నాయకులకు ఆత్మీయ విందు ఏర్పాటు చేశారు. ఖమ్మంలోని టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షులు గుంటుపల్లి నివాసంలో ఏర్పాటు చేసిన ఈ విందుకు జిల్లా వ్యాప్తంగా టీఎన్జీవోస్ నాయకులతోపాటు వివిధ ఫోరమ్‌ల అధ్యక్ష కార్యదర్శులు, జర్నలిస్టులు పాల్గొన్నారు. ఈ సందర్భం గా గుంటుపల్లి నివాసంలో కేక్ కట్ చేసి వేడుక చేసుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ గెజిటెడ్ ఉద్యో గుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఏలూరి శ్రీనివాసరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉద్యోగుల హక్కుల సాధన కోసం టీఎన్జీవోస్ కృషి చేయాలని పిలుపునిచ్చారు. జిల్లాలోని ఉద్యోగుల ఆకాంక్షలకు అనుగుణ ంగా పనిచేయాలని యూనియన్ బాధ్యులకు సూచించారు. టీఎన్జీఓస్ జిల్లా అధ్యక్షుడు గుంటుపల్లి శ్రీనివాస్ నివాసంలో ఏర్పాటు చేసిన అభినందన సభలో టీఎన్జీఓస్ ఖమ్మం జిల్లా కమిటీ కి నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు గుంటుపల్లి శ్రీనివాసరావును జిల్లా కార్యదర్శి కొణిదెన శ్రీనివాస్ ను తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షులు కస్తాల సత్యనారాయణ, రెవిన్యూ సర్వీస్ ఉద్యోగుల సంఘం నాయకులు సునీల్ రెడ్డి, ఉపాధ్యాయ సంఘం నాయకులు వైవి, ఖమ్మం జిల్లా సంక్షేమ అధికారుల ఫోరం అధ్యక్షులు కోటపాటి రుక్మారావు, ఖమ్మం జిల్లా కమిటీ తరుపున వైస్ ప్రెసిడెంట్ ఎర్రా రమేష్, ఆర్గనైజింగ్ సెక్రటరీ పెద్దినేని రాధాకృష్ణ, జాయింట్ సెక్రటరీ ఏలూరి కోణార్, జాయింట్ సెక్రటరీ(ఉమెన్) శ్రీమతి రాధికా రెడ్డి, జడ్ ఎస్ జయపాల్, ఇతర కార్యవర్గ సభ్యులంతా కలిసి శాలువాలతో సత్కరించి అభినందనలు తెలియజేశారు.